# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
సోమవారం 30.03.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## ఇద్దరు గొర్రెల కాపరులు గల్లంతు



7లో..

# జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి జాతీయ అధ్యక్షులుగా ఉన్న సీనియర్ పాత్రికేయులు మానసాని కృష్ణారెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కార్యక్రమాలను ముమ్మరం చేశారు.సంఘ సభ్యత్వ నమోదుకు చేపట్టిన డ్రైవ్‌కు జర్నలిస్టుల నుంచి అనూహ్య మద్దతు వస్తోంది. సంఘాలు, మీడియాలకతీతంగా అన్ని ప్రాంతాల నుంచి సభ్యత్వాలను నమోదు చేయించుకుంటున్నారు.అదేవిధంగా జిల్లా కమిటీలతోపాటు రాష్ట్ర కార్యవర్గాన్ని బలోపేతం చేయడానికి నూతన నియామకాలు చేపడుతున్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా జర్నలిస్టుల సంక్షేమ సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంచిర్యాల జిల్లాలోని 'కిడ్స్ ప్లే స్కూల్' ఆవరణలో జర్నలిస్టు సంక్షేమ సంఘం జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు.



### జోరుగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) సభ్యత్వాల నమోదు

### రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల నుంచి అనూహ్య మద్దతు

### జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి

- మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక
- జిల్లా అధ్యక్షుడిగా మోకనపల్లి బద్రి
- ప్రధాన కార్యదర్శిగా గోపాల్ రెడ్డి
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిపురం మధు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బత్తుల సతీష్, కుషనపల్లి సతీష్,మాదాసు శ్రీకాంత్ యాదవ్



జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు మాదాసు శ్రీకాంత్ యాదవ్,కుశనపల్లి సతీష్,బత్తుల సతీష్‌లను నియమించినట్లుగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదివారం ప్రకటించారు.త్వరలోనే మంచిర్యాల జిల్లాలో మరిన్ని నియామకాలు చేస్తామన్నారు. జర్నలిస్టుల పక్షాన జిల్లాలో అనేక కార్యక్రమాలను నిర్వహించామని రానున్న రోజుల్లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం మరింతగా పోరాటం చేస్తామన్నారు. ఈ స్థాయిలో మంచిర్యాల జిల్లా నుంచి జర్నలిస్టుల నుంచి స్పందన రావడం అభినందనీయ మన్నారుగతంలో వివిధ కారణాలతో అనైక్యంగా ఉన్న జర్నలిస్టు మిత్రులంతా జర్నలిస్టుల సంక్షేమంలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి అనూహ్య మద్దతు దక్కుతోందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ సంఘం తరపును ప్రతీ పాత్రికేయుడికి రక్షణగా నిలవడమే కాక వారికి వృత్తిలో తగు శిక్షణ ఇచ్చి వారిని మెరుగైన పాత్రికేయులుగా తీర్చిదిద్దుతామన్నారు.

**వాస్తవం:హైదారబాద్**
జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి జాతీయ అధ్యక్షులుగా ఉన్న సీనియర్ పాత్రికేయులు మానసాని కృష్ణారెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కార్యక్రమాలను ముమ్మరం చేశారు.సంఘ సభ్యత్వ నమోదుకు చేపట్టిన డ్రైవ్‌కు జర్నలిస్టుల నుంచి అనూహ్య మద్దతు వస్తోంది.సంఘాలు,మీడియాలకతీతంగా అన్ని ప్రాంతాల నుంచి సభ్యత్వాలను నమోదు చేయించుకుంటున్నారు.అదేవిధంగా జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని బలోపేతం చేయడానికి నూతన నియామకాలు చేపడుతున్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా జర్నలిస్టుల సంక్షేమ సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంచిర్యాల జిల్లాలోని 'కిడ్స్ ప్లే స్కూల్' ఆవరణలో జర్నలిస్టు సంక్షేమ సంఘం జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని సీనియర్ పాత్రికేయులు,ఉన్నత విద్యావంతులు 'మోకనపల్లి బద్రి'ని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్య దర్శిగా సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ రెడ్డిని, వైస్ ప్రెసిడెంట్‌గా డి.వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిపురం మధు ,జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్ ,మాదాసు శ్రీకాంత్ యాదవ్, బత్తుల సతీష్‌లను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ.. నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహు కరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అదేవిధంగా తోటి జర్నలిస్టు సభ్యులకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని, జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానాని రమేష్, సిరిపురం మధు, దుర్గం వెంకటేష్ ,కుశన పెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీ కాంత్ యాదవ్, బీజోన్ రవి, శనిగారపు వెంకటేష్, జైపూర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కార్యవర్గంలోకి మంచిర్యాల నుంచి ఎన్నిక

జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు మాదాసు శ్రీకాంత్ యాదవ్,కుశనపల్లి సతీష్,బత్తుల సతీష్‌లను నియమించినట్లుగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదివారం ప్రకటించారు.త్వరలోనే మంచిర్యాల జిల్లాలో మరిన్ని నియామకాలు చేస్తామన్నారు.జర్నలిస్టుల పక్షాన జిల్లాలో అనేక కార్యక్రమాలను నిర్వహించామని రానున్న రోజుల్లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం మరింతగా పోరాటం చేస్తామన్నారు.చిన్న పిలుపు మేరకు ఈ స్థాయిలో మంచిర్యాల జిల్లా నుంచి జర్నలిస్టుల నుంచి స్పందన రావడం అభినందనీయమన్నారు.వారు తమ మీద ఉంచిన విశ్వాసాన్ని ఎన్ని ఒడుదొడుకులొచ్చినా తప్పక నిలబెట్టుకుం టామన్నారు. గతంలో వివిధ కారణాలతో అనైక్యంగా ఉన్న జర్నలిస్టు మిత్రులంతా జర్నలిస్టుల సంక్షేమంలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి అనూహ్య మద్దతు దక్కుతోందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ సంఘం తరపును ప్రతీ పాత్రికేయుడికి రక్షణగా నిలవడమే కాక వారికి వృత్తిలో తగు శిక్షణ ఇచ్చి వారిని మెరుగైన పాత్రికేయులుగా తీర్చిదిద్దుతామన్నారు.త్వరలోనే పాత్రికేయుల హక్కుల సాధనకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.



# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### మిలియన్ మార్చ్ తరహాలో పోరాటం చేయండి: కవిత

**కవాడిగూడ, మార్చి 29 :** చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న 5 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే మిలియన్ మార్చ్ తరహాలో మరో ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎ?సలో ఉండి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయలేకపోయానని, ఆనాటి ప్రభుత్వ పాపంలో తనకూ భాగస్వామ్యం ఉందని ఇందుకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా క్షమించాలని కోరారు. త్వరలో తెలంగాణ జాగృతి ఆధ్వర్వాన కొత్త పార్టీ ఆవిర్భవిస్తుందని, తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, వారిని పర్మినెంట్ చేస్తామన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మిగతా రాష్ట్రాల మాదిరిగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జకృష్ణ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇండియన్స్ విజయంతో ఆరంభించింది.
ఆరంభ మ్యాచ్ ఫోబియాను అధిగమిస్తూ రికార్డు విజయంతో కోల్ కతా నైట్ రైడర్స్‌కు ముంబై చెక్ పెట్టింది.

# రోహిత్, రికెల్టన్ అర్ధశతకాల హోరు

### రికార్డు ఛేదనతో మురిసిన ముంబై



**ముంబై:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను ముంబై ఇండియన్స్ విజయంతో ఆరంభించింది. ఆరంభ మ్యాచ్ ఫోబియాను అధిగమిస్తూ రికార్డు విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ముంబై చెక్ పెట్టింది. 221 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో 80 పరుగులతో గట్టి పునాది వేసిన ఈ ద్వయం మ్యాచ్‌ను ముంబైవైపు తిప్పింది. వీరిద్దరు ఔటైనా కెప్టెన్ హార్దిక్ పాండ్యా (18 నాటౌట్), తిలక్ వర్మ(20)లు ఆడుతూపాడుతూ లాంఛనం పూర్తి చేశారు.పంతొమ్మిదో సీజన్ రెండో మ్యాచ్‌లోనూ రెండొందల లక్ష్యం సరిపోలేదు. వాంఖడేలోనూ బ్యాటర్ల విధ్వంసానికి బౌలర్లు తేలిపోగా ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 221 పరుగుల భారీ ఛేదనలో ముంబై ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) బౌండరీలతో రెచ్చిపోయారు. ఫుల్ షాట్లతో హిట్‌మ్యాన్, స్టన్నింగ్ షాట్లతో రికెల్టన్ అలరించగా పవర్ ప్లేలోనే 80 పరుగులు దాటిన ముంబై స్కోర్ బోర్డు ఆ తర్వాతా పరుగులు పెట్టింది.మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఓవర్లో దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన రోహిత్ బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. కాసేపటికే 24 బంతుల్లో రికెల్టన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా కొండంత లక్ష్యం కాస్త మంచు ముక్కలా కరిగిపోయింది. అనుకుల్ రాయ్ డైవింగ్ క్యాచ్‌తో రోహిత్ ఔటైనా ఇంప్యాక్ట్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్(16) ఉన్నంత సుపు ధనాధన్ ఆడాడు. ఫిఫ్టీతో చెలరేగిన రికెల్టన్ మెరుపు ఇన్నింగ్స్ త్రోకు రన టవ్వగా.. అప్పటికే ముంబై గెలుపువాకిట నిలిచింది. 37 పరుగులు అవసరమైన వేళ తిలక్ వర్మ(20)తో కలిసి కెప్టెన్ హార్దిక్ పాండ్యా(18 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు. 6 వికెట్ల తేడాతో గెలుపొందిన ముంబై రెండు పాయింట్లు దక్కించుకుంది.

# వీర్నపల్లిలో మేకల, గొర్రెల సంత




### ప్రారంభించిన పాలకవర్గం

వాస్తవం : వీర్నపల్లి

వీర్నపల్లి మండలం లోని రైతు వేదిక స్థలంలో గొర్రెల మరియు మేకల సంత ప్రారంభించటం జరిగింది అని సర్పంచ్ మల్లారపు జ్యోష్ణ అరుణ్ తెలిపారు. మండలం లోని ప్రజలు మరియు పరిసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల ప్రజలు ఇట్టి సేవలు సద్వినియోగం చేసుకుకోవాలి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు,మండల నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# జె ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులుగా మోకనపల్లి బద్రి

### నిజాయితీకి దక్కిన అరుదైన గౌరవం

### జిల్లా జర్నలిస్టుల రక్షణకై ..అహర్నిశలు కృషి చేస్తానన్న 'బద్రి'





వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లాలోని "కిడ్స్ ప్లే స్కూల్" ఆవరణంలో నిర్వహించిన జెఎస్ఎస్ జర్నలిస్టు సంక్షేమ సంఘం జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహణ అదేవిధంగా జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని "మోకనపల్లి బద్రి"ని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్గా.. డి. వెంకటేష్, జి ల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధు ,జిల్లా ఉపాధ్య క్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్ ,మాదాసు శ్రీకాంత్ యాదవ్,బత్తుల సతీష్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడు తూ.. నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహు కరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి ధన్యవా దాలు తెలియజేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో పని చేస్తున్న( జేఎస్ఎస్) జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అ దేవిధంగా ఇతర సంఘాల జర్నలిస్టు సభ్యులకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని, జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. మానసాని రమేష్, సిరిపురం మధు, దుర్గం వెం కటేష్ ,కుశలపెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీ కాంత్ యాదవ్, బీజోన్ రవి, శనిగారపు వెంకటేష్, జైపూర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన పార్ పెల్లి హనుమాన్ భక్తులు



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలం లోని పారుపల్లి గ్రామం నుండి 150 మంది వరకు హనుమాన్ భక్తులు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఈ గ్రామం నుండి కొండగట్టుకు వంద కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అంజన్న మీద భక్తి భావనతో జైశ్రీరామ్ అనుచు భక్తులు బయలుదేరడం జరిగింది. ఈ గ్రామానికి చెందిన 70 సంవత్సరాల వృద్ధుడు కటకం లక్ష్మయ్య ఇప్పటికి 19వ సారి నడుస్తున్నట్లు చెప్పడం జరిగింది. అతనితోపాటు దాదాపు 150 మంది వరకు భక్తులు కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లడం జరిగింది.

### జెఎస్ఎస్ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా

# భీమారానికి చెందిన జర్నలిస్ట్ సిరిపురం మధుకర్



వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో ఆదివారం రోజున నిర్వహించిన జెఎస్ ఎస్(జర్నలిస్ట్ సంక్షేమ సంఘం) జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహణ అదేవిధంగా మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మోకనపల్లి బద్రిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా డి. వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధుకర్ ,జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్ మాదాసు శ్రీకాంత్ యాదవ్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహుకరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు అదేవి ధంగా మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న జేఎస్ ఎ స్ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అదేవి ధంగా ఇతర సంఘాల జర్నలిస్టు సభ్యులకు కాలుకు ముల్లటిన ముందుంటానని జర్నలి స్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. మానసాని రమేష్, సిరిపురం మధుకర్, దుర్గం వెంకటేష్ ,కుశలపెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీకాంత్ యాదవ్,రవి, శనిగారపు వెంకటేష్, ఠాకూర్ సుశీల్ కుమార్, గంగాధరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 44 వ దినోత్సవం సందర్భంగా టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగంపల్లి వెంకటి, మెంగని హన్మాండ్లు, మర్రి కొమురయ్య, పోతరాజు రాజేశం, మెంగని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పై నినాదాలు చేస్తూ పార్టీ పునః వైభవానికి కృషి చేస్తామని పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి వెంకటి ఉద్ఘాటించారు.

# వీధి వ్యాపారులకు గొడుగుల వితరణ

### దాతలకు ధన్యవాదాలు తెలిపిన లయన్ నీలి ప్రకాష్



వాస్తవం : చర్ల

చర్లలో ప్రతివారం జరిగే ఆదివారం సంతలో చిరు వ్యాపారులు, వీధి వ్యాపారస్తులు ఎండ తాపానికి విలవిలాడిపోవడం, నిలువ నీడకు కూడా నోచుకోకపోవడం కడు సోచనీయం. ఈ విషయం సంతలో మీకోసం మేమున్నాం టీం సభ్యుల దృష్టికి వచ్చిన వెంటనే, దీనికి పరిష్కారంగా 50, 60 సంవత్సరములు నిండిన మహిళా వ్యాపారులకు 7 అడుగుల వెడల్పు ఉన్న నీడ - గొడుగులను ఉచిత పంపిణీ చేద్దామనే ఉద్దేశంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టడం జరిగింది.ఒక్కో గొడుగుకు - 700/- రూ" చొప్పున - వితరణలు సేకరించి మొదటి విడతగా తెప్పించిన 8 గొడుగులను ఆదివారం లబ్ది దారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చర్ల మండల ప్రజలకు విస్తృత సేవలు అందించడంలో సంస్థ ముందు వరుసలో పయని స్తుందనీ, సుమారు 1 కోటి రూపాయల వితరణలను సేకరించి - సుమారు 1,80,000 మంది లబ్ధిదారులకు సేవలందేలా కార్యక్రమాలు చేసామనీ, ప్రస్తుతం సంతలో వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు లబ్ది చేకూరేలా ఈ నీడ గొడుగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే మిగిలిన వ్యాపారులకు కూడా రాబోవు సంతలో ఈ గొడుగులను ఉచిత పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి సేవా కార్యక్రమానికి వెన్నంటి నడిపిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మన్నేపులి శ్రీనివాసరావు,చింతా రామ్మోహన్ మాస్టారు, బీవీ ప్రతాప్, చింతలపాటి అశోక్, కొమ్మి నాగేశ్వరరావు, దొడ్డి తాతారావు, చింతలపూడి లక్ష్మీ, కుప్పాల నిరంజన్, ఎన్నమూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఎస్వీ జ్యువెల్లరీ వన్ గ్రామ్ గోల్డ్ షాపు ప్రారంభం

ఖమ్మంపల్లి సర్పంచ్ కరుణాకరన్ రెడ్డి శ్వేత

సామాన్యులకు అందుబాటులో వన్ గ్రాము గోల్డ్ నగలు

లేటెస్ట్ డిజైన్లతో ప్రత్యేక ఆకర్షణ



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని నూతన మోడల్ బస్ స్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎస్వీ జ్యూవెల్లరీ' వన్ గ్రామ్ గోల్డ్ షోరూమ్‌ను ఖమ్మంపల్లి సర్పంచ్ కరుణాకరన్ రెడ్డి శ్వేత ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన తొలి విక్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ కరుణాకరన్ రెడ్డి శ్వేత మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, సామాన్య ప్రజలు అసలు బంగారాన్ని కొనలేని పరిస్థితి నెలకొందని, ఇలాంటి తరుణంలో గజ్వేల్ ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వన్ గ్రామ్ గోల్డ్ నగలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. మహిళలకు నచ్చే విధంగా, లేటెస్ట్ ట్రెండ్ కు అనుగుణంగా అనేక రకాల డిజైన్లు ఈ షాపులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లికూతురు అలంకరణకు అవసరమైన నగలు, మహిళలు, యువతీ యువకులు వివిధ శుభకార్యాలకు ధరించే ప్రత్యేక ఆభరణాలు ఇక్కడ లభిస్తాయన్నారు. గజ్వేల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాణ్యతతో కూడిన వన్ గ్రామ్ గోల్డ్ నగలు ఇక్కడ సరసమైన ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యాజమాన్యం, నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లండన్‌లోని మిల్టన్ క్వీన్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు




వాస్తవం : వేములవాడ

లండన్ లోని మిల్టన్ క్విన్ ప్రదేశంలో ఘనంగా నిర్వహించుకున్న శ్రీరామ నవమి వేడుకలు, ఇతర నగరాలలో కూడా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇంతకు మునుపు మరెప్పుడూ లేని రీతిలో ప్రవాస భారతీయులు ఒక మహత్ కార్యాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. శ్రీసీతారాముల కళ్యాణం వేడుక కార్యక్రమానికి పట్టం కట్టారు. వందలాది భక్తులు, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరు శ్రీరామ నవమి వేడుకలలో ఎంతో ఉత్సంగా, ఆనందంగా పాల్గొన్నారు.శ్రీరామ నవమి వేడుకలు ప్రవాస భారతీయుల ఆధ్వర్యంలో చాలా ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరిగాయి. లండన్, తదితర ప్రాంతాలలోని ప్రధాన హిందు దేవాలయాలలో శ్రీరామ కోటి రాసే కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, చిన్న పిల్లల కోసం సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించారు.లండన్‌లోని తెలుగువారు, ఇతర ప్రవాస భారతీయులు కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్నారు. శ్రసీతారాముల కల్యాణం, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేములవాడకు చెందిన పంజాల హిమయ- ప్రవీణ్, ఎన్ ఆర్ ఐ లు పాల్గొని ప్రపంచం నలుమూలల శ్రీరామ నవమి కార్యక్రమాన్ని విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ అందుకున్న తాటిపాముల వాసి

సామాజిక సేవా రంగంలో బందెల

భిక్షపతికి అరుదైన గౌరవం




వాస్తవం : తిరుమలగిరి

తాటిపాముల గ్రామానికి చెందిన బందెల బిక్షపతి ప్రస్తుతం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేగా విధులు నిర్వహిస్తున్నారు. సామాజిక సేవా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన 'డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ' వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. హైదరాబాద్ అబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, మాజీ మంత్రి సిని నటుడు బాబూమోహన్ చేతులమీదుగా బందెల భిక్షపతికి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. బందెల బిక్షపతి కి డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. తాటిపాముల గ్రామంలో పుట్టి పెరిగి, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని, నేడు ఉన్నత ప్రభుత్వ అధికారిగా ఎదగడమే కాకుండా, సామాజిక సేవా దృక్పథంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుపొంది డాక్టరేట్ అందుకోవడం మా గ్రామానికి గర్వకారణమన్నారు. భిక్షపతి సాధించిన ఈ విజయం గ్రామంలోని యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్

వాస్తవం : చందుర్తి

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ మండల ప్రజలను హెచ్చరించారు. క్రికెట్ జూదం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చందుర్తి మండల పరిధిలో ఎవరైనా బెట్టింగ్‌లు నిర్వహించినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మీ ప్రాంతంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 100 డయల్ లేదా, 9187126 56420 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా యువత ఆశకు పోకుండా బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, కష్టార్జితాన్ని వృధా చేసుకోవద్దని ఎస్ ఐ రమేష్ విజ్ఞప్తి చేశారు.

# వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు



డీఆర్ డిఓ, మెప్మా ఆధ్వర్యంలో

జిల్లావ్యాప్తంగా నిర్వహణ

హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్ డిఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతి కార్యాలయాల్లో అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు.బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు.వయోజన మహిళలు బోధన సద్వినియోగం చేసుకొని..పరీక్షలకు హాజరయ్యారు.ఈకార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం



# అమ్మకు అక్షరమాల పరీక్ష

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని పెరక వాడ, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉల్లాస్-నవభారత సాక్షరత కార్యక్రమం 2022 భాగంగా ఆదివారం అమ్మకు అక్షరమాల మూల్యాంకన పరీక్ష నిర్వహించారు. ఇందులో స్వశక్తి సంఘాల మహిళలకు 50 సంవత్సరాలు పై వయసు ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ఉల్లాస్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం పురస్కరించుకుని గ్రామంలో మహిళకు 5వ తరగతి ఉచితంగా పరీక్షలు ప్రభుత్వం నిర్వహించడం జరిగింది ఎలాంటి సర్టిఫికెట్ లేనివాళ్లు రాయడం వచ్చేవాళ్ళు ఈ ఉచిత పరీక్షకు గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు.



మహిళలందరికీ విద్యను అందించడమే ఈ ఉల్లాస్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాల శారద , వార్డు సభ్యులు, సిఏలు పిట్ల సువర్ణ,జిందం గంగ , మల్యాల రజిత ,పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీలో యువకుల చేరికలు

వాస్తవం : సిరిసిల్ల

కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8,9 వార్డు ల్లోని పలువురు యువకులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.... నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులకు స్వాగతం పలుకుతున్నామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం, ప్రజల సంక్షేమం కోరుతూ అమలు చేస్తున్న పథకాల గురించి క్షేత్రస్థాయిలో అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కోరారు.నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలు ఏఐసిసి, పిసిసి, డిసిసి, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఏ పిలుపు నైనా స్వీకరించి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, స్థానిక నాయకులు బదుగు బారత్, నాగరాజు, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎస్టేట్స్‌లో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి

వాస్తవం : శేర్లింగంపల్లి

మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎస్టేట్స్‌లో సి ఎస్ అర్ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేయబోయే పార్కు అభివృద్ధి పనులను స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా శ్రీకాంత్ గారు మాట్లాడుతూ...గాయత్రి ఎస్టేట్స్ కాలనీలో గల పార్కును స్థానికులు, వృద్ధులు, పిల్లలు వినియోగించుకునేలా సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అభివృధి పనులను చేపట్టడం జరిగినది అని, పార్కులో వాకింగ్ ట్రాక్, బెంచీలు, లైటింగ్ సదుపాయాలు, గ్రీనరీ, పిల్లల ఆటపరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది అని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తాజా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీలోని పార్కుల అభివృద్ధి వల్ల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు కాలనీ అందాన్ని కూడా పెంచుతుందని శ్రీకాంత్ పేర్కొన్నారు. గౌరవ పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ సహకారంతో అవసరమైన మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ అర్ సంస్థ ప్రతినిధులు,కాలనీ వాసులు నరేందర్, హరి, హరీష్, సుధీర్, రాజు, సురేంద్ర,ప్రతాప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ సెక్రటరీగా ఆకారం రమేష్ నియామకం

వాస్తవం : మంచిర్యాల: మందమర్రి పట్టణానికి చెందిన ఆకారం రమేష్‌ను కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా డీసీసీ సెక్రటరీగా నియమించారు. గ తంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ విభాగాల్లో చురుగ్గా పనిచేసిన ఆయన, 2023 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ఆకారం రమేష్ మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మ కం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





| S.No. | NAME |
|---|---|
| 26. | Puranam Sairam Koushik |
| 27. | Nalimela Swamy |
| 28. | Muduguri Komuraiah |
| 29. | Morla Sudhakar |
| 30. | Janardhan Reddy |
| 31. | Kadari Rathnakar Rao |
| 32. | Sunkari Srinivas |
| 33. | K Kavya |
| 34. | Dagam Sudharani |
| 35. | Jammikunta Vijay |
| 36. | Chilakani Rajamani |
| 37. | Merugu Chaithanya |
| 38. | Velpula Srinivas |
| 39. | Mahankali Srinivas |
| 40. | Akarapu Ramesh |
| 41. | Gone Narsaiah |

# నేతకాని సమాజ అభ్యున్నతికి సేవలతో నేతకాని సేవ ఫౌండేషన్



వాస్తవం : కాటారం

నేతకాని సమాజ అభివృద్ధి కోసం విద్య, వైద్యం, పేద కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా నేతకాని సేవ ఫౌండేషన్ కృషి చేస్తోందని ఫౌండేషన్ అధ్యక్షుడు కుమ్మరి అశోక్, కార్యదర్శి గంట దేవదాస్ తెలిపారు.కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేతకాని ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సమాజంలోని వెనుకబడిన పేద కుటుంబాలకు విద్య, వైద్యం రంగాల్లో ఆర్థిక సహాయం అందించేందుకు ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు.యువత విద్యలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేతకాని సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి దుర్గం సాగర్ బాబు నేత, ఉపాధ్యక్షులు గాలి సదువలి, గోగుల రాజేష్, కార్యదర్శులు బీరెల్లి రాజయ్య, దొంగిరి రవి, సలహాదారులు గంట సమ్మయ్య, కొండగొర్ల రామ్ నారాయణ, ప్రచార కార్యదర్శులు కొండా రామ్, బీరెల్లి మహేష్ పాల్గొన్నారు.

# అనాథ, ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు ఆనందాన్ని పంచిన 'ఐడియల్ కిచెన్' కార్యక్రమం






వాస్తవం : శేర్లింగంపల్లి

మాధాపూర్‌లోని కాకతీయ హిల్స్ ప్రాంతంలో, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవెల్ల కార్తికేయన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఐడియల్ కిచెన్ అవుట్‌డోర్ డైనింగ్ ఇనిషియేటివ్" కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు ఆహారం అందించడంతో పాటు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు కూడా పంపిణీ చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు.ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ "చిన్నారుల ఆనందమే నిజమైన ఆనందం. వారికి ఆహారం మాత్రమే కాదు, విద్య కూడా ఎంతో ముఖ్యం. సమాజంలో వెనుకబడిన పిల్లలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆనందంగా పాల్గొని భోజనం స్వీకరించి, అందించిన బహుమతులను సంతోషంగా స్వీకరించారు.మానవత్వం -- సేవలోనే మహిమ ఉంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

# జెఎస్సెస్ జిల్లా అధ్యక్షులుగా మోకనపల్లి బద్రి ఎన్నిక

### నిజాయితీకి దక్కిన అరుదైన గౌరవం




వాస్తవం : మంచిర్యాల

మంచిర్యాల జిల్లా జర్నలిస్టుల రక్షణకై అహర్నిశలు కృషి చేస్తానని మోకనపల్లి బద్రి తెలిపారు. ఆదివారం మార్చి 29న మంచిర్యాల జిల్లా లోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో నిర్వహించిన జెఎస్సెస్ జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మోకనపల్లి బద్రిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా డి. వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిపురం మధు, జనరల్ సెక్రటరీగా మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్ ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్, మాదాసు శ్రీకాంత్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాసాని రమేష్, దుర్గం వెంకటేష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్, శేఖర్, ఆంజనేయులు, బీజోన్ రవి, జైపూర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద బోనాల వద్ద రోడ్డు ప్రమాదం



### వృద్ధురాలు మృతి

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్  అర్బన్ పరిధిలోని పెద్ద బోనాల సమీపంలో ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీకొని పరారు కాగా, వృద్ధురాలు  దేశపు నర్సవ్వ అనే వృద్ధురాలు మృతి చెందినట్లు తెలిపారు. వృద్ధురా...కాలు తెగిపడి పోయినట్లు సమాచారం. అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### హాజరై ప్రారంభించిన జిల్లా టిడిపి నాయకులు

### మాజీ రైతు క్లబ్బు చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు



వాస్తవం : చర్ల

చర్ల మండల కేంద్రంలో స్థానిక టీడీపీ దిమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా నాయకులు మరియు రైతుక్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు తదనంతరం అయన  మాట్లాడుతూ రాబోయే కాలంలో కూటమి తెలంగాణలో ప్రభంజనం సృష్టించబోతోంది అని అదేవిధంగా ప్రజలు బి ఆర్ ఎస్ కి మరియు కాంగ్రెస్ కి అవకాశం ఇచ్చారు అని ఈసారి కచ్చితంగా టీడీపీ నేతృత్వంలో కూటమి తెలంగాణలో అధికారంలో రాబోతుంది అని ప్రతి టీడీపీ కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి కృషిచేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎడారి సత్యనారాయణ డివిజన్ నాయకులు రేగల్ల సుధాకర్ మండల నాయకులు ఎడ్ల సత్తిబాబు చంటి బాసిబోయిన నాగేశ్వరరావు పూజారి కొండబాబు బేత ప్రసాద్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా జోగినాథుని రథోత్సవం



### వేలాదిగా హాజరైనభక్తులు

వాస్తవం : అందోల్

జోగిపేట పట్టణంలో గత వారం రోజులుగా జరుగుతున్న జోగినాదుని జాతరలో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం వైభవ పేతంగా జరిగింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో పిరమిట్లు కొలిపే కాంతులతో ఎటు చూసినా వేలాది భక్త జనం కిక్కిరిసిన భక్తులు భజన పాటలు ఓం నమశివాయ కీర్తనలతో  పట్టణం మారు మ్రోగింది. జోగినాథ్ మహారాజ్ కి జై అని నినాదాలతో భక్తులు రథాన్ని ముందుకు లాగుతూ జోగినాథ్ గుట్ట పై ఉన్న జోగినాథ్ గుడి వరకు లాగారు . మధ్య మధ్యలో బాణ సంచాల పేలుళ్లు ఆకాశం తారాజువ్వల తో కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో జోగినాథ్ రథోత్సవ కమిటీ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ చిట్టిబాబులతో 20 మంది కౌన్సిలర్లు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# మన్‌కీ బాత్‌లో ముదిగుంటకు ప్రధాని ప్రశంసలు




వాస్తవం : జైపూర్

భారతదేశ ప్రధానమంత్రి చీఞతీవఅనతీఞ వీశీఎఱ గారి మన్ కీ బాత్ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలానికి చెందిన ముదిగుంట గ్రామం ప్రత్యేకంగా ప్రస్తావన పొందింది. గ్రామంలో చేపట్టిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఆదర్శంగా నిలిచాయని ప్రధాని పేర్కొన్నారు. ముదిగుంటలో నిర్మించిన నీటి కుంటలు గ్రామంలోని పశువులతో పాటు అడవిలోని ప్రాణుల దాహార్తిని తీర్చడంలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అలాగే, సోక్ పిట్స్ నిర్మాణం వల్ల భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు నీటి సమస్యలు తగ్గే అవకాశముందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ముదిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీపతి బాపు రావు, సర్పంచ్ ఆకుల రవి కుమార్, ఏపీఓ బి. బాలయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ కార్యదర్శి పి. సురేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన ఈ చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



### 33/11కేవి సబ్ స్టేషన్‌ను 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంపు

### సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

వాస్తవం : ముస్తాబాద్

మండల ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రధాన లక్ష్యమని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగాలో వోల్టేజ్, అధిక లోడ్ సమస్యలు తీర్చడానికి 33/11కేవి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్‌ను 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్  అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. చాలా కాలంగా ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామ పంచాయతీని ఆదివారం  అడిషనల్ కలెక్టర్ పి. చంద్రయ్య ఆకస్మికంగా సందర్శించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన సానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇంకుడు గుంతలను ప్రత్యక్షంగా తనిఖీ చేసిన ఆయన, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమంపై గ్రామ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, పనుల అమలుపై ఆరా తీశారు. గ్రామంలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రధాని “మన్ కీ బాత్” కార్యక్రమంలో ముదిగుంట గ్రామం ప్రస్తావన రావడం పట్ల సర్పంచ్ ఆకుల రవికుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, పంచాయతీ కార్యదర్శి, ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, పాలక వర్గ సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సిరి రాజు మహిళ సొసైటీ రిజిస్ట్రేషన్ మాది

**గిరిజనుల మధ్య చిచ్చులు పెడుతున్న గిరిజనేతరులు**

**మా సొసైటీలతో మునిగిల శివకి, పనేంటి?**

**అసలు వారెవడు? మా సొసైటీలతో అతనికి సంబంధం ఏమిటి? ఇది పార్టీ కాదుగా?**

**పార్టీ సిద్ధాంతాలు పక్కనపెట్టి ప్రజలను రెచ్చగొడుతూ, బ్లాక్ మెయిల్ రాజకీయాలు**

**స్కూల్లో కాలేజీల్లో బ్లాక్మెయిల్ చేస్తూ డబ్బు సంపాదన**

**మాజీ జెడ్పిటీసి ఇర్పా శాంత**

**శ్రీ సిరి రాజు మహిళా సొసైటీ అధ్యక్షురాలు తెల్లం కౌశల్య, మండిపాటు**





**చర్ల:వాస్తవం**

శ్రీ సిరాజు మహిళా సొసైటీ రిజిస్ట్రేషన్ 319పై మహిళా సభ్యులు పూర్తయినట్లు సొసైటీ అధ్యక్షురాలు తెల్లం కౌసల్య మీడియా సమావేశంలో తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద చట్టబద్ధంగా జరిగినట్లు ఆమె మీడియాకు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ సిరాజు సొసైటీ అధ్యక్షురాలు తెల్లం కౌసల్య మాట్లాడుతూ మొదట్లో మా కొయ్యూరు పంచాయతీలో సార్లమ్మ సొసైటీ పంచాయతీ ఉండేది అందులో మేము సభ్యులుగా కలవాలని 436 మంది సభ్యులతో కలిసి వెళితే మమ్మల్ని ఆ పంచాయతీ వాళ్ళు కలవనివ్వలేదు , అందులో మమ్మల్ని చేర్చుకోకపోవడంతో మేము ఒక కొత్త కమిటీని సృష్టించి శ్రీ సిరి రాజు సొసైటీని తెచ్చుకున్నాం కొయ్యూరు, రామంజపురం, సుందరయ్య కాలనీ, చీమలపాడు, గ్రామాల సభ్యులతో సొసైటీని నడిపిస్తున్నాము ప్రతి విషయాన్ని మా సభ్యుల సహకారాలతో నడిపిస్తున్న తరుణంలో ఒక సంవత్సరం తర్వాత పాలెం నాగరాజు అనే వ్యక్తి ఊరికి ఒక నలుగురైదుగురిని తీసుకొని మా సొసైటీ నుంచి ఇర్పా సామ్రాజ్యం అనే మహిళను తప్పు త్రోవ పట్టించి మా సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేసేవాడు. 319 మందిలో 50 మంది నాగరాజు వైపు వెళ్లారు. ఆ వెళ్లిన వాళ్లకి తెలుసు మేము ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని బయలా ప్రకారమే ప్రతిదీ వాళ్ళకి తెలియపరిచే వాళ్ళం. రిజిస్ట్రేషన్ కాపీలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మా వద్ద ఏమేమి ఉండాలో అన్ని మా వద్ద ఉన్నా కానీ మా పై తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేసి మా సంఘానికి చీల్చే ప్రయత్నం చేశారు. ఆ కాంట్రాక్టర్ వద్దు, ఈ కాంట్రాక్టర్ వద్దు అని లేనిపోనివి చెప్పి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేసేవారు. ఈ పని చేస్తున్నది పక్కన ఉండి నడిపిస్తున్న గిరిజనేతరులు అని మాకు తెలుసు పాలెం నాగరాజు, మునిగిల శివ, కచ్చుల కల్పన, పాలెం చుక్కయ్య, వంటి వారు లేనిపోని సమాచారాలు అందించి మా మధ్య చిచ్చులు పెడుతూ ఇదే మా సొసైటీ అంటూ వాళ్ళని రెచ్చగొడుతూ ఈ పత్రాలనే నకిలీ పత్రాలుగా సృష్టించి శ్రీ సిరాజు మహిళా సోసైటీ మాది అంటూ వాళ్లను రెచ్చగొడుతూ సొసైటీకి అడ్డుపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ర్యాంపు ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు మా దగ్గర ఉన్నాయి, పై నలుగురు వ్యక్తులు గిరిజనేత్రులకు కొమ్ము కాస్తూ గిరిజన సంఘాల మధ్య చిచ్చులు పెడుతూ ధనాపేక్ష ఇదేయంగా పనిచేస్తున్నారు, వాళ్లకి ఏం సంబంధం ఈ సొసైటీల తోటి ఏ సంబంధం లేని మునిగిల శివ అనే వ్యక్తి మాజీ అధ్యక్షురాలకు ఖబర్దార్ అంటూ సవాల్ విసిరటం ఎంతవరకు సమంజసం అని మహిళా సంఘాలు మండిపడ్డారు అసలు వాడెవడు మా గిరిజనుల గురించి మాట్లాడటానికి వాడికి ఏ హక్కుతో మాట్లాడుతున్నాడు రాజకీయ నాయకుడు అయితే కావచ్చు మా గిరిజనుల సొసైటీల గురించి వాడికి ఏంటి సంబంధం అని తెల్లం కౌసల్య మండిపడ్డారు. ఒక గిరిజన మహిళకి ఖబర్దార్ అని సవాల్ విసరటం ఏంటని గిరిజనుల మహిళలలు మండిపడుతున్నారు. మా గిరిజలను తక్కువ చేసి మాట్లాడానికి వాడికి ఏమిటి సంబంధం. పత్రికా విలేకరుల సమక్షంలో ఎటువంటి బహిరంగ చర్చకైనా మేము సిద్ధమని తెల్లం కౌసల్య అన్నారు. ఒరిజినల్ సొసైటీ పత్రాలు మా దగ్గర ఉన్నాయి. వాళ్ల దగ్గర ఉన్న పత్రాలు ఏమిటో అందరి ముందు బహిర్గతంగా చూపించాలని ఎటువంటి చర్చలు కైనా, ఏ అధికారుల దగ్గర కైనా తాము సిద్ధమేనని తేల్లం కౌశల్య అన్నారు. కెచ్చల కల్పనకు ఏం తెలిసి మాట్లాడుతుంది ఇక్కడ సభ్యులు ఎంతమంది ఉన్నారో సంఘంలో ఎంతమంది ఉన్నారో ఆమెకు సంబంధం ఏంటి అని విరుచుకుపడ్డారు. వార్డులు ఎన్ని ఉన్నాయో, మా మండలం గురించి దానికి ఏం తెలుసు, మా సంఘంలో సభ్యులు ఎంతమంది ఉన్నారో నేను నిరూపిస్తా నువ్వు నిరూపిస్తావా కల్పనా, అసలు నీకు సంబంధం ఏమిటి నీకు ఏదైనా ఉంటే రాజకీయపరంగా చూసుకోండి మా గిరిజనుల సొసైటీలతో మీకేంటి సంబంధం ఎంఎల్ ప్రజాపంద పార్టీ వాళ్లు కొన్ని సొసైటీలను అమ్ముకున్నారు మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి. ఉపాధి కోసం గిరిజనులకు ఉపాధి కల్పించడం కోసం ధ్యేయంగా పనిచేసిన మా సొసైటీ సభ్యులను అమ్ముకోవటానికి వాళ్ళకి ఏం సంబంధం మా సొసైటీ కి ఎకౌంటు ఎకౌంటు కూడా ఉంది ప్రతి ఒక్క సభ్యుల దగ్గర అకౌంట్లో ఉన్నాయి . ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి ఇర్ఫార్శాంత మాట్లాడుతూమా సొసైటీ మా హక్కులు అని, పోరాడి తెచ్చుకున్న మా సొసైటీలపై ఈ మునిగిల శివ కల్పనకు ఏంటి సంబంధం అని ఒక కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ కమ్యూనిస్టు సిద్ధాంతాలను మర్చిపోయి గిరిజనేతరులు గిరిజనులను ఖబడ్దార్ అంటారా వాళ్లు మా కోయ జాతికి సంబంధించిన వాల్లా, అసలు మా ర్యాంపులపై వాళ్లకు పెత్తనం ఏంటి మా సభ్యులు మొత్తం 300 మంది రెడీగా ఉన్నారు ఎక్కడికైనా చర్చలకైనా సిద్ధంగా ఉన్నారని, వాడికే గనక దమ్ముంటే ఒక అబ్బకి అమ్మకి పుట్టిన వాడే అయితే నువ్వు మగాడివే అయితే బహిరంగ చర్చలకు రండి మేము సిద్ధంగా ఉన్నాము మేము ఇసుక తోడుకున్నాము మాకు ఎవిడెన్స్ ఉంది కాబట్టి కలెక్టర్ ప్రొసీడింగ్ ఇచ్చారు ఆర్థరైజేషన్ కమిటీ అని లెటర్ ఇచ్చారు, ఇసుక అంతా ఇప్పుడు పైకి డంపింగ్ చేసిన తర్వాత మాది అంటున్నారు ఇది దోపిడి రాజ్యమా దొంగల రాజ్యమా ఆదివాసీలను మోసం చేయడమే గా అని మాజీ జడ్పిటిసి ఇర్పాశాంతమండి పడ్డారు.ఇర్ప సామ్రాజ్యం అనే మహిళ ఇసుక ఎత్తేటప్పుడు కూడా ఉంది ప్రస్తుతం మునిగిల శివ ఆమెను అడ్డుపెట్టుకుని అధ్యక్షురాలుగా నియమించి సంఘాలను విచ్ఛిన్నం చేస్తున్నాడు. మా సంఘంలో సభ్యురాలుగా ఉండి ఇక్కడ రాజీనామా పత్రాన్ని సమర్పించకుండా వేరే సంఘంలో అధ్యక్షురాలు ఎలా అయింది? అధ్యక్షరాలుగా ఉన్న సంఘాన్ని లీడ్ చేయాలని మునిగిల శివ ఎలా చెబుతున్నాడు అతనివి బ్లాక్ మెయిల్ రాజకీయాలు స్కూల్లో కాలేజీళ్లల్లో బ్లాక్ మెయిల్ చేయించుకుంటూ డబ్బు సంపాదిస్తున్న శివ. మునిగల శివ అనే వ్యక్తి ఒక బ్లాక్ మెయిలర్ .చీమలపాడు వద్దు చర్ల స్టేషన్ కి రమ్మను బహిరంగ చర్చలకు సిద్ధంగా ఉండాలని దీనికి సమాధానం చెప్పాలి హెచ్చరించారు. ఈ గ్రామంలో ఐదు పంచాయతీల సొసైటీలో సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో ఘనంగా గరుడోత్సవం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఆదివారం గరుడోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గరుడిపై శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామంలో అంగరంగ వైభవంగా రథయాత్ర కొనసాగింది.ఉదయం అర్చకులు హోమం బలిహరణం చేసి రతబలిని పూర్తి చేశారు. వచ్చిన భక్తులకు నిమ్మ లక్ష్మి నారాయణ రెడ్డి దంపతులు అన్నదానం చేశారు.గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మోతె లక్ష్మారెడ్డి ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు షేక్ గౌస్, మండే శ్రీనివాస్, లద్దునూరి హనుమాన్లు, నల్ల పరుశురాములు, నిమ్మ సుధాకర్ రెడ్డి, సిరిపురం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కావేరి యూనివర్సిటీకి ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

**డైరెక్టర్ డాక్టర్ హర్ష పోల్సాని అవార్డు స్వీకారం**

**విద్యార్థుల నైపుణ్యం పరిశోధనలకు గుర్తింపుగా అవార్డు**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

సిద్దిపేట జిల్లా గౌరారం శివారులోని కావేరి యూనివర్సిటీ ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డును దక్కించుకుంది. శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ హర్ష పోల్సాని ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల సంస్థ చూపుతున్న అంకితభావం, నిబద్ధత, అందిస్తున్న నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలు ఈ అవార్డుకు కారణమయ్యాయని తెలిపారు. వ్యవసాయం, సాంకేతికత ఆధారిత పరిష్కారాల్లో పరిశోధనలు, పరిశ్రమలకు అనుగుణమైన కోర్సులు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కావేరి యూనివర్సిటీ ఉన్నత విద్యలో ప్రత్యేక గుర్తింపు పొందిందని వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి చికిత్స పొందుతూ మృతి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూరు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న శ్రీహిందూ అనే విద్యార్థిని తోటి స్నేహితులతో గొడవ జరగడంతో మనస్థాపం చెంది హాస్టల్ లోనే క్రిమిసంహారకమందు సేవించడంతో మంచిర్యాల పట్టణంలోనీ ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు చికిత్స పొందుతూ శ్రీహిందూ విద్యార్థిని మృతి చెందింది. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బాల్క సుమన్ నిరుపేద విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,50లక్షల ఎక్స్ గ్రేషియా మరియు 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అమ్మకు అక్షరం మరకలు

## ఎన్ఐఓఎస్ ఎఫ్ఎల్ఎటి పరీక్ష



వాస్తవం : జైపూర్

మహిళా సాధికారతకు దోహదపడే "అమ్మకు అక్షరం మరకలు అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా ఎన్ఐఓఎస్ ఎఫ్ఎల్ఎటి పరీక్షను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముదిగుంట గ్రా మ సర్పంచ్ రవి , ఎంపీఓ శ్రీపతి బాపూ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహి ళలు విద్య ద్వారా తమ జీవితాల్లో మార్పు తీసుకురాగలరని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంతోష్ కుమార్, సీసీ శంకర్, వీవీఓఏలు మరియు పరీక్ష రాసే సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎడ్లబండ్ల ఊరేగింపు



వాస్తవం : అందోల్

జోగిపేట జోగినాథ్ జాతరలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎడ్ల బండ్ల ఊరేగింపు అట్టహాసంగా సాగింది. జోగిపేట రైతుల చె ఎడ్లబండ్లను సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి డప్పు చప్పులు బ్యాండ్ మేళాలతో పట్టణంలోని పురవీధుల గుండా బండ్ల ఊరేగింపు సాగింది. రైతులు డాన్స్ లు చేసుకుంటూ ఉత్సాహంగా కదిలారు. జోగినాథ్ మహారాజ్ కీ జై అనే నినాదాలతో పట్టణం దద్దరిల్లిపోయింది.

# ఇద్దరు గొర్రెల కాపరులు గల్లంతు

## గొర్రెల కాపరులు మృతి ధర్మారంలో విషాదం





వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం ఇద్దరు గొర్రెల కాపరులు గల్లంతు అయ్యారు. గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇద్దరు గొర్రెల కాపరులు తమ గొర్రెలను స్నానం చేయించేందుకు సమీపంలోని నీటి వనరుకు తీసుకువెళ్లగా అనుకోని ప్రమాదం జరిగింది. గొర్రెలను నీటిలోకి దింపిన సమయంలో వారు అదుపుతప్పి లోతైన ప్రాంతంలోకి వెళ్లి గల్లంతైనట్లు సమాచారం. ఈ ఘటన గ్రామంలో ఆందోళనకు గురిచేసింది. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. గల్లంతైన వారి కోసం శోధన కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన మొండయ్య, లక్ష్మీరాజం మృతి చెందినట్లు నిర్ధారించారు. గొర్రెల కాపర్లు మృతి చెందడంతో కుటుంబీకులు బోరుబోరున విలపించారు. గ్రామంలో విషాదం నెలకొంది. మృతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలకు పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



వాస్తవం : జైపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయి నుండి పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రతను మరింత మెరుగుపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, పెన్షన్‌ల వంటి సౌకర్యాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని, సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, పంచాయతీ కార్యదర్శికి పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. పన్నుల వసూలు, మురుగు కాలువ వ్యవస్థ శుభ్రత, వర్షపు నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఈ రోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి ప్రశంసించిన గ్రామపంచాయతీలోని రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీల చివర కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని ఎం. పి. ఓ., ఎ. పి. ఓ., పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బాపు, ఎ.పి.ఓ., డి.పి.ఎం. సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వాస్తవం : వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ గద్దె వద్ద జెండా ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ సభ్యులు చింతలకోటి రామ స్వామి గౌడ్ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ...1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఆవర్భవించి బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ లకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని,2 రూపాలకు 1 కిలో బియ్యం, పేద ప్రజలకు చేనేత బట్టలు, రైతులకు ఉచిత విద్యుత్ అందించడం జరిగిందని, మద్యం నిషేధించడం చరిత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరేల భాస్కర్, దేవయ,తూంరాజు, ఆరెల్లి నర్సయ్య, రాపెల్లి దేవదాసు,గోనె మల్లారెడ్డి,నేదూరిమల్లేశం,క్రైర భూమయ్య,దాసరి వెంకటేశంర మూడపెల్లి రాజయ్య,ఆరెల్లి దేవయ్య,చింతలకోటి రాజశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు

**వాస్తవం: రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలోని చర్చిలలో మట్టల ఆదివారం(పాల్మ్ సండే) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు అత్యంత పవిత్రమైన రోజుగా మట్టల ఆదివారంను బావిస్తారు. యేసుక్రీస్తు యెరుసలేము నగరంలోకి గాడిద మీద విజయవంతంగా ప్రవేశించిన సంఘటనకు జ్ఞాపకార్థం ఈ వేడుక. ఈస్టర్ పండుగకు ముందు వచ్చే ఆదివారం ను పాల్మ్ సండే గా జరుపుకుంటారు. చర్చీలలో ఖర్జురపు ఈత మట్టలను చేత బట్టుకుని హోసన్నా అంటు జయధ్యానాలు చేస్తు క్రీస్తును రాజుగా తమ హృదయాలలోకి ఆహ్వానిస్తారు. రాజేంద్రనగర్ మన్నా చర్చిలో పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతిల ఆధ్వర్యం లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో  తై కాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు బుద్వేల్‌కు చెందిన సిస్టర్ గోల్కొండ జెరుషా సునీతాజ్ బైబిల్ సందేశాలను వివరించారు. చర్చిలకు వస్తున్న విశ్వాసులు మంచి అలవాట్లతో జీవించాలన్నారు. ఎన్ని సార్లు బైబిల్ వాక్యాలు విన్నప్పటికి పద్దతులు మార్చుకోకపోవడం మంచిది కాదన్నారు. యేసు క్రీస్తు చూపిన ప్రేమను ఇతరులకు చూపుతు, తగ్గింపు స్వభావం కలిగి జీవించాలన్నారు. బుద్వేల్ మెథడిస్ట్ చర్చి, బెథెస్టా మిషన్ గాస్పెల్ చర్చి తోపాటు రాజేంద్రనగర్ లోని పలు ప్రార్థన మందిరాలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్



కె.నతానియేల్, సిస్టర్ ఎస్. యేసుమణి, పాస్టర్ జాన్ బైరోస్, పాస్టర్ ప్రణీత్ బాబు , రెవరెండ్ డాక్టర్ జి. విజయ భూషణం, రెవరెండ్ ప్యాట్రిక్, రెవరెండ్ కె. సుందర్ పాల్, రెవరెండ్ పి. స్వర్ణ కుమార్, పాస్టర్ సోమారం రాజ్ కుమార్, పాస్టర్ జేపీ పాల్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, పాస్టర్ జాన్ వెస్లీ, రెవరెండ్ ఎం. విజయ్ కుమార్, పాస్టర్ యేసన్న, పాస్టర్ దినకర్, సిస్టర్ లీనాదేవదాస్, పాస్టర్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ ప్రమోద్, పాస్టర్ పాల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరా పార్క్‌లో జరిగే నిరాహార దీక్షను విజయవంతం చేయండి



**వాస్తవం : దౌల్తాబాద్**

నేడు హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరిగే నిరాహార దీక్షలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగపల్లి సాయిలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి గారి కృష్ణ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రెస్క్లబ్లో నిరాహార దీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అన్నారు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల సాగు భూమిని కేటాయించాలన్నారు జీవో నెంబర్ 58 59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలని విద్యా రిజర్వేషన్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్యను అమలు చేయాలన్నారు ఎస్సీ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్లు కేటాయించి సబ్సిడీ రుణాల మంజూరు చేయాలని ఊహక్కులు దళితుల వద్ద నుండి లాక్కున్న అసైన్డ్ భూములను తిరిగి వారికి ఇవ్వాలన్నారు కార్మిక గుర్తింపు పారిశుద్ధ కార్మికులకు నాలుగవ తరగతి ఉద్యోగుల గుర్తించి కనీసం 20 వేల వేతనం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, స్వామి, హరి తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యత నిర్మూలనకు ఉల్లాస్ కార్యక్రమం

**వాస్తవం : కాటారం**

సమాజంలో నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం కాటారం మండలంలో సమర్థవంతంగా కొనసాగుతోంది. సంఘాలలో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, వారికి ప్రాథమిక అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వేలిముద్రలు వేయాల్సిన పరిస్థితిలో ఉన్న మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో రోజుకు ఒక గంట పాటు చదువు నేర్పించే కార్యక్రమాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యత పొందిన వారికి తమ పేరును తాము రాయడం, సంతకం చేయడం, సాధారణ పఠనం, లెక్కలు చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు నేర్పిస్తున్నారు. విద్య ద్వారా వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో 29.03.2026న మండలంలో



ని బయ్యారం, అంకుశాపూర్, ఇబ్రాహీంపల్లి, చింతకాని గ్రామాలలో మధ్యాహ్నం 2 గంటలకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో సుమారు 200 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొని తమ నేర్చుకున్న విషయాలను ప్రదర్శించారు. పరీక్షల నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి, సజావుగా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, వీఓఏలు, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భవన్‌లో డా.ఉండవల్లి శ్రీదేవి



**వాసవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న ఎన్టీఆర్ భవన్  టిడిపి పార్టీ  కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లో  మాజీ శాసనసభ సభ్యురాలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ డా. ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బక్కని నరసింహులు( టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే), అరవింద్ కుమార్ గౌడ్( టిటిడిపి అధ్యక్షుడు) తో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని సీనియర్ సభ్యులకు కేక్ ను తినిపించారు డా.ఉండవల్లి శ్రీదేవి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటుచేసిన పెద్ద  స్క్రీన్ మీద ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కార్యక్రమం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని అందరూ ఆసక్తిగా విని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే సంక్షేమానికి నాంది

**ఘనంగా 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**

**పెద్దపల్లి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలనకు నాంది పడిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చి,కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన ఏకైక పార్టీ టీడీపీ అని కొనియాడారు. ముఖ్యంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజకీయ గుర్తింపునిస్తూ,పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పార్టీ 44 ఏళ్లుగా కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణలో టీడీపీ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని,రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని



ధీమా వ్యక్తం చేశారు. వివిధ పార్టీల్లో ఇబ్బందులు పడుతున్న బీసీ నాయకులు,కార్యకర్తలు తిరిగి తమ సొంత గూడైన తెలుగుదేశంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంటు కార్యదర్శి,అసెంబ్లీ ఇన్‌చార్జ్ కోల కిషన్ రావు,పట్టణ అధ్యక్షుడు కొప్పుల మురళి,నాయకులు అక్కపాక చంద్రయ్య,పెర్క శ్రీనివాస్ తోపాటు కార్యకర్తలు,పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం

# అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ అందుకున్న తాటిపాముల వాసి

### సామాజిక సేవా రంగంలో బందెల భిక్షపతికి అరుదైన గౌరవం



వాస్తవం : తిరుమలగిరి

తాటిపాముల గ్రామానికి చెందిన బందెల భిక్షపతి ప్రస్తుతం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేగా విధులు నిర్వహిస్తున్నారు. సామాజిక సేవా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన 'దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ' వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. హైదరాబాద్ అబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, మాజీ మంత్రి సిని నటుడు బాబూమోహన్ చేతులమీదుగా బందెల భిక్షపతికి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. బందెల భిక్షపతి కి డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. తాటిపాముల గ్రామంలో పుట్టి పెరిగి, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని, నేడు ఉన్నత ప్రభుత్వ అధికారిగా ఎదగడమే కాకుండా, సామాజిక సేవా దృక్పథంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుపొంది డాక్టరేట్ అందుకోవడం మా గ్రామానికి గర్వకారణమన్నారు. భిక్షపతి సాధించిన ఈ విజయం గ్రామంలోని యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

# ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు



### గుండెపూరి సర్పంచ్ కొమ్ము సోమన్న

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపూరి గ్రామం లో ప్రతి మహిళ చదువుకోవాలని సర్పంచ్ కొమ్ము సోమన్న అన్నారు. ప్రతి మహిళ చదివితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉజ్వాల పథకం ద్వారా నిరక్షరాస్యులైన. మహిళలు చదువు కొని జీవితంలో ఎదగాలని సూచించారు. ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు అని, దీనిలో భాగంగా గ్రామంలోని మహిళా సంఘం సభ్యులకు చదువుపై అవగాహన పెంచేందుకు పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏ. మాధవి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



వాస్తవం : మంచిర్యాల

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. ఆదివారం జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రతను మెరుగుపరచాలని, ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, పెన్షన్‌ల వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పన్నుల వసూలు, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన సిబ్బందిని అభినందించారు. అలాగే గ్రామంలో రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించి డ్రైనేజీల చివర కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బాపు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారతే ఉల్లాస్ ప్రధాన లక్ష్యం



### ఎంఈఓ శంకర్ రాథోడ్

వాస్తవం : రాజేంద్రనగర్

సామాజిక సాధికారత లో భాగంగా చదువురాని వారికి చదివించడం రాయడం నేర్పించడమే ఉల్లాస్ (అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ అల్ ఇన్ సొసైటీ) కార్యక్రమ ప్రధాన లక్ష్యమని రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్ తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉల్లాస్ పరీక్షా కార్యక్రమం రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్, గండిపేట ఎంఈఓ నిరంజన్, జిహెచ్ఎంసి డిపిఓ స్వాతి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ... ఈ పరీక్షకు మొత్తం 199 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఇందులో 68 మంది పురుషులు కాగా 131 మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం మహిళలు, పురుషులలో అక్షరాస్యతకు దిక్సూచి అన్నారు. జీవితానికి నేర్చుకోవాల్సిన విద్యపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అంతే కాకుండా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. నిరక్షరాస్యులను చైతన్య పరిచి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని ఎంఈఓ పేర్కొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

### జడ రాములు యాదవ్



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి జానీమియా లు విచ్చేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు తో పాటుగా రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సమానపు హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడం అన్ని వర్గాలకు చట్టసభలకు వెళ్లేందుకు అవకాశాలు కల్పించడం లాంటి విప్లవాత్మమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టినటువంటి పార్టీ తెలుగుదేశం ఎన్టీఆర్ అని కొనియాడారు నేటితరం యువత రాజకీయాల్లోకి రావాలని ఎన్టీఆర్ ఆశ స్ఫూర్తి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఒక విప్లవత్మక మలుపు తీసుకొచ్చిన పార్టీ సంచనాలకు సంక్షోభావాలను చావు చూసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో మహానటుడు నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన ఈ పార్టీ అప్పటి రాజకీయ వ్యవస్థను సవాలు చేసింది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆదిపత్యానికి ప్రత్యామ్నాయంగా ప్రజలు ముందుకు వచ్చింది ఒక ఏడాది కాలంలోపే 1983లోని అధికారంలోకి రావడం టిడిపి చరిత్రలోనే కాక దేశ రాజకీయాల్లో కూడా ఒక మైలురాయి తెలుగు రాజకీయాల్లో ఒక విప్లవ శక్తిగా అవతరించిన పార్టీ టిడిపి ముద్ర వేసుకుంది ప్రజా సమ్మకం ఆత్మగౌరవం అభివృద్ధి ఈ మూడు సూత్రాలతో తన ప్రయాణాన్ని నిర్మించి ఉంది 1982లో నందమూరి తారక రామారావు వేసిన ఈ విత్తనం నేడు ఒక విశాల వృక్షంగా ఎదిగి మళ్లీ అధికారాన్ని అందుకుంది తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లో జ్వాలా రగిలించారు 1983 లోనే అధికారం దూసుకెళ్లిన టిడిపి 1984లో సంక్షోభం ఎదురైన కుదుపులు పార్టీని కదిలించిన ప్రజలు తీర్పు టిడిపిని తిరిగి సింహాసనంపై కూర్చోబెట్టింది ప్రజలే మా బలం వారి విశ్వాసమే మా విజయం నారా చంద్రబాబు నాయుడు తెలుగు వాడి గౌరవం కోసం ఈ పార్టీ పుట్టింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి నాగయ్య మండల పార్టీ కార్యదర్శి బంటు అంజయ్య, గ్రామస్తులు పిట్టల అనిల్, వేముల కాశయ్య,వల్లపు దాస్ వెంకన్న,వెంకట్రెడ్డి, షేక్ రహీం, మక్బూల్ మక్తుమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం, ఇల్లందలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

వాస్తవం వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లందలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ అధ్యక్షులు పాకనాటి దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించగా,విద్యాపీఠం ప్రాంత సంఘటన కార్యదర్శి పథాకమూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా ప్రముఖ సీనియర్ న్యాయవాది రావు అమరేందర్ రెడ్డి , వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ , జిల్లా విద్యాపీఠం బాధ్యులు చింతకింది కృష్ణమూర్తి , స్థానిక మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొడగాని కన్నయ్య గారు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.నిర్వాహకులు శ్రీ సరస్వతీ శిశు మందిర్ ను విద్యాపీఠానికి అనుసంధానం చేసే మనవి పత్రాన్ని విద్యాపీఠం వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పథాకమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలతో పాటు సంస్కారం, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు గతంలో కొన్ని పరిస్థితుల కారణంగా నిరాదరణకు గురైన శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు ప్రస్తుతం సమాజం నుండి మళ్లీ విశేష ఆదరణ పొందుతూ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నాయని తెలిపార ఇంకా మాట్లాడుతూ, స్థానిక స్థాయిలో పాఠశాల అభివృద్ధికి అవసర



మైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలు, దాతలు, పూర్వ విద్యార్థులు, సేవాభావం కలిగిన వ్యక్తులు చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు విద్యాపీఠం తరపున అందించే శిక్షణా కార్యక్రమాలు, విద్యా మార్గదర్శకాలు, పాఠ్య పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే ప్రోత్సాహక చర్యలు వంటి సహాయ సహకారాలను వివరించారు కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రధాన కార్యదర్శి రాయపురపు కుమారస్వామి ఉపాధ్యక్షులు మచ్చ సమ్మయ్య సభ్యులు చీపురు వెంకట స్వామి , మహిళా సేవికలు తక్కెళ్లపెల్లి శ్రీదేవి , గార్లపాటి మంజులా రెడ్డి , అలాగే ఇతర ప్రముఖులు, స్వయం సేవకులు, కార్యకర్తలు, తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమం సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించబడింది. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాఠశాల అభివృద్ధికి సమాజం నుండి మరింత మద్దతు లభించనున్నదని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు

# ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం మక్త గ్రామ పరిధిలో ఆదివారం చల్లూరు.గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేష్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా అదుపులోకి తీసుకోని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

# ఐద్వా సమక్షంలో ఆదర్శ వివాహం



వాస్తవం : సిరిసిల్ల

అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు ఆదేపు రజిత సమక్షంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఆదర్శ వివాహం జరిపించారు.కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి టి స్కైలాబాబు ఆధ్వర్యంలో పెద్దల సమక్షంలో ఆదర్శ పెళ్లి రిజిస్టర్ మ్యారేజ్ జరిపించి సెడ్మాకి రేణుక, ఆదెపు రవితేజ వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిపించారు.మీరు పెళ్లికి చాలామంది పెద్దలు ఆశీర్వదించారు ఇలాంటి ఆదర్శ వివాహాలు జరిపించుకుని సమాజంలో మరింత ముందుకు సాగాలని రాజన్న సిరిసిల్ల అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం, కుల వివక్ష పోరాట సంఘం, వివిధప్రజా సంఘాలు మద్దతు పలికారు.

# ప్రజల డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోవాలి

## రావుల శ్రీధర్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్.పి ఆర్.హిల్స్ లోని క్రీడా మైదానానికి స్థానికుల అభ్యర్థన మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి ఆదివారం ముఖ్య నాయకులతో( బి ఆర్ఎస్ పార్టీ ,), స్థానికులతో, కార్యకర్తలతో కలిసి క్రీడా మైదానానికి వెళ్లి అక్కడ సమస్యలను స్వయంగా చూశారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రౌండ్ లో ప్రభుత్వం నిర్మించదలచిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం మరో చోట చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఖాళీ స్థలం , క్రీడా మైదానం ఇదొక్కటే ఉంది. అక్కడ భవన నిర్మాణం సరి కాదు, వాకర్స్కు , పిల్లలకు , క్రీడాకారులకు ఉన్న అవకాశాన్ని దెబ్బతెసినట్లవుతుంది. గ్రౌండ్



కింది భాగంలో గత ప్రభుత్వం నిర్మించిన ఫంక్షన్ హాల్ కూడా నిరుపయోగంగా మారింది . కావాల్సిన మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలి .అదే సమయంలో ప్రజల డిమాండ్ ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వర్కింగ్ విమెన్ హాస్టలును మరో చోట నిర్మించి , గ్రౌండ్ ను యథావిధిగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని అన్నారు.

# పేదల పెన్నిధి సీఎం సహాయ నిధి

## ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు
## హుస్నాబాద్ మండలంలో 29 మందికి చెక్కుల పంపిణీ

వాస్తవం : హుస్నాబాద్

పేదలకు పెన్నిధిగా నిలుస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తున్న సీఎం సహాయనిది అండగా నిలుస్తుంది అన్నారు. హుస్నాబాద్,అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని పోతారం (ఎస్) గ్రామం పందిళ్ళ మరియు వివిధ గ్రామాలలో గ్రామాలలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంక చందు మాట్లాడుతూ.. హుస్నాబాద్ మండలంలోని మొత్తం 17 గ్రామాలకు సంబంధించి మంజూరైన రూ. 11 లక్షల 32 వేల విలువైన 29 చెక్కులను బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పోతారం (ఎస్) గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు చెక్కులు అందించారు.?రాష్ట్ర రవా



ణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులకు త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.ఆసుపత్రి బిల్లులను క్యాంపు కార్యాలయంలో అందజేసిన నాలుగు నుంచి ఐదు నెలల వ్యవధిలోనే ప్రభుత్వం నుంచి ఈ నిధులు మంజూరవుతున్నాయని వివరించారు. తమ కష్టకాలంలో అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కాలం కరిగినా..
తరాలు మారినా..
నిజం ..నిజమే




చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక ..వాస్తవం
9618616110
వాస్తవం



జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110